# లోహాలు-2

1. **నీటిని శుద్ధి చేయడానికి వాడే పటికలో ఉండే లోహ అయాన్‌లు?**

   ఎ) పొటాషియం బి) అల్యూమినియం

   సి) ఎ, బి డి) ఏదీకాదు

2. **పసుపు పచ్చ కాంతిని వెదజల్లే విద్యుత్ దీపాల్లో ఏ లోహానికి చెందిన ఆవిరులు ఉంటాయి?**

   ఎ) మెర్క్యురీ బి) సోడియం

   సి) మాంగనీసు డి) బంగారం

3. **నీటిలో నిల్వ చేయలేని మూలకం?**

   ఎ) సోడియం బి) మెర్క్యురీ

   సి) వెండి డి) బంగారం

4. **ఒక భాగం గాఢ నైట్రికామ్లం, మూడు భాగాల గాఢ హైడ్రోక్లోరికామ్ల మిశ్రమ ద్రావణాన్ని ఏ లోహం కరిగించడానికి ఉపయోగిస్తారు?**

   ఎ) వెండి బి) రాగి

   సి) బంగారం డి) ఇనుము

5. **ఫ్లాష్ బల్బుల్లో ఉపయోగించే అధిక కాంతి వెదజల్లే వైర్లు ఏ లోహంతో తయారు చేస్తారు?**

   ఎ) సిల్వర్ బి) మెగ్నీషియం

   సి) రాగి డి) అల్యూమినియం

6. **కాకరపువ్వొత్తులు (టపాకాయలు) కళ్లు మిరు మిట్లుగొలిపే తెల్లని కాంతి వెదజల్లడానికి కారణమైన లోహం?**

   ఎ) అల్యూమినియం బి) మెగ్నీషియం

   సి) సిల్వర్ డి) మెర్క్యురీ

7. **మొక్కల్లో కిరణజన్య సంయోగ క్రియలో పాల్గొనే మూలకం?**

   ఎ) ఐరన్ బి) కాపర్

   సి) సోడియం డి) మెగ్నీషియం

8. **పచ్చ, మాణిక్యం (రూబీ), పుష్యరాగం (సఫైర్ ) లాంటి రత్నాలు ఏ సమ్మేళనాలు?**
   (గ్రూప్-1, 2003)

   ఎ) ఇనుము బి) రాగి

   సి) తత్తునాగం డి) అల్యూమినియం

9. **ఎక్కువ విస్తృతున్న థర్మామీటర్లో వాడే ద్రవం?**

ఎ) ఆల్కహాలు బి) నీరు

సి) పాదరసం డి) గాలియం

10. కొన్ని రకాల తినుబండారాల (స్వీట్లు)పై ప్రస్తుతం ఉపయోగిస్తోన్న చవకైన కాగితపు పొర ఏ లోహానికి సంబంధించింది?

ఎ) అల్యూమినియం బి) మెగ్నీషియం

సి) మెర్క్యురీ డి) ఇనుము

11. ఎముకలు విరిగినప్పుడు కట్లు కట్టడానికి, బొమ్మల తయారీకి ఉపయోగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ దేని సమ్మేళనం?

ఎ) సోడియం బి) పొటాషియం

సి) కాల్షియం డి) అల్యూమినియం

12. టపాకాయల్లో ఆకుపచ్చని మంట రావడానికి కారణమైన సమ్మేళనం?

ఎ) బేరియం నైట్రేట్ బి) సోడియం నైట్రేట్

సి) పొటాషియం నైట్రేట్

డి) సోడియం క్లోరైడ్

13. కండరాల సంకోచంలో కీలకపాత్ర పోషించే అయాన్?

ఎ) సోడియం బి) పొటాషియం

సి) కాల్షియం డి) మెగ్నీషియం

14. మెర్క్యురీ మిశ్రలోహాన్ని అమాల్గం అంటారు. మెర్క్యురీ ఏ లోహంతో అమాల్గం ఏర్పరచదు?

ఎ) ఇనుము బి) ప్లాటినం

సి) ఎ,బి డి) ఏదీకాదు

15. దంతాల్లో రంధ్రాలు నింపడానికి వాడే అమాల్గంలో మెర్క్యురీతో పాటు ఉండే ఇతర లోహం?

ఎ) సిల్వర్ బి) టిన్

సి) జింక్ డి) అన్నీ

16. సాధారణ ట్యూబ్‌లైట్లో ఉండే లోహ ఆవిరులు?

ఎ) సిల్వర్ బి) అల్యూమినియం

సి) మెర్క్యురీ డి) సోడియం

17. టపాకాయలు సింధూర ఎరుపు రంగు మంటనివ్వడానికి వాటిలో ఏ మూలకం వాడుతారు?

ఎ) స్ట్రాన్షియం బి) బేరియం

సి) పొటాషియం డి) సోడియం

18. 18 భాగాలు బంగారానికి 6 భాగాలు రాగి కలిపితే బంగారం శుద్ధత?

ఎ) 18 కారెట్లు బి) 24 క్యారెట్లు

సి) 6 క్యారెట్లు డి) 22 క్యారెట్లు

19. **మనిషి ఉపయోగించిన మొదటి లోహం?**

ఎ) బంగారం బి) వెండి

సి) రాగి డి) ఇనుము

20. **జంతువుల ఎముకలు, దంతాల్లో ఉండే కాల్షియం సమ్మేళనం?**

ఎ) కాల్షియం సల్ఫేట్ బి) కాల్షియం ఫాస్ఫేట్

సి) కాల్షియం నైట్రేట్ డి) కాల్షియం క్లోరైడ్

21. **వీటిలో ఫెర్రో అయస్కాంత పదార్థం?**

ఎ) ఇనుము బి) కోబాల్ట్

సి) నికెల్ డి) పైవన్నీ

22. **నీలివర్ణంలో ఉండే లవణం?**

ఎ) కాపర్ సల్ఫేట్

బి) ఫెర్రస్ సల్ఫేట్

సి) మాంగనీస్ సల్ఫేట్

డి) సోడియం సల్ఫేట్

23. **క్రిమి సంహారక ధర్మం ఉండటంతో ఏ ద్రావణాన్ని పిప్పి పళ్ల సమస్య ఉన్న వారికి పుక్కలించమని వైద్యులు సలహా ఇస్తారు?**

ఎ) పొటాషియం పర్మాంగనేట్

బి) సోడియం క్లోరైడ్

సి) ఫెర్రస్ సల్ఫేట్

డి) కాపర్ సల్ఫేట్

24. **వాయు కాలుష్యం కారణంగా వాతావరణం లోకి విడుదలయ్యే లోహం?**

ఎ) వెండి బి) బంగారం

సి) సీసం డి) ఐరన్

25. **వాహనాల పొగ గొట్టాల్లోని కేటలైటిక్ కన్వర్టర్లలో వాడే లోహం?**

ఎ) వెండి బి) బంగారం

సి) ప్లాటినం డి) ఇనుము

26. **పాలిథిన్ తయారీకి ఉపయోగించే జిగ్లర్-నటా ఉత్ప్రేరకంలోని లోహం?**

ఎ) ప్లాటినం బి) టైటానియం

సి) ఇనుము డి) మాంగనీస్

27. **విరిగిన ఎముకలు అతికించే ప్రక్రియలో సర్జరీలో స్క్రూలు, ప్లేట్ల తయారీకి ఏ లోహం వాడుతారు?**

ఎ) బంగారం బి) వెండి

సి) టాంటలం డి) నికెల్

28. రంధ్రాలు చేయడంలో ఉపయోగించే డ్రిల్ కొనల గట్టిదనానికి వాడే పదార్థం?

ఎ) వజ్రంబి) టంగస్టన్ కార్బైడ్

సి) ఐరన్ డి) స్టీల్

29. రంగుల కళ్ళద్దాల తయారీలో వాడే పదార్థం?

ఎ) ఫెర్రస్ ఆక్సైడ్ బి) సిల్వర్ క్లోరైడ్

సి) ఫెర్రిక్ ఆక్సైడ్ డి) నికెల్ ఆక్సైడ్

30. అత్యంత కచ్చితమైన పరమాణు గడియారాల్లో వాడే మూలకం?

ఎ) యురేనియం బి) సీసియం

సి) లిథియం డి) స్ట్రాన్షియం

31. అర్జెంటైట్ నుంచి సంగ్రహించే మూలకం?

ఎ) వెండి బి) బంగారం

సి) ప్లాటినం డి) టైటానియం

32. సినబార్ ఖనిజం నుంచి సంగ్రహించే లోహం?

ఎ) పాదరసం బి) రాగి

సి) వెండి డి) బంగారం

33. క్యాన్సర్ చికిత్సలో వాడే సంశ్లిష్ట సమ్మేళనం?

ఎ) సిస్‌ప్లాటిన్ బి) ట్రాన్స్‌ప్లాటిన్

సి) పొటాషియం డైక్రోమేట్

డి) పొటాషియం డై ఆక్సైడ్

34. కార్బాక్సీపెప్టైడేజ్-ఎ అనే ఎంజైమ్‌లో ఉండే లోహం?

ఎ) కోబాల్ట్ బి) ఐరన్

సి) జింక్ డి) కాల్షియం

35. కీళ్లనొప్పుల వ్యాధి నయం చేయడానికి ఉపయోగించే ఆయుర్వేద మందుల్లో వాడే లోహం?

ఎ) రాగి బి) బంగారం

సి) పాదరసం డి) ఇనుము

36. వీటిలో గట్టిగా, సాగే గుణం ఉన్న లోహం?

(సివిల్స్-2000)

ఎ) కార్బొరండం బి) టంగ్‌స్టన్

సి) పోత ఇనుము డి) నిక్రోమ్

37. జతపరచండి?

ఎ) హైపో1) ఐరన్

బి) క్లోరైడ్2) సోడియం

సి) ముత్యం 3) అల్యూమినియం

డి) ఉక్కు (స్టీల్) 4) కాల్షియం

| | ఎ | బి | సి | డి |
|---|---|---|---|---|
| ఎ) | 1 | 2 | 3 | 4 |
| బి) | 4 | 3 | 2 | 1 |
| సి) | 2 | 3 | 4 | 1 |
| డి) | 3 | 2 | 1 | 4 |

38. ఆర్ద్ర మెగ్నీషియం సల్ఫేట్‌ను విరేచనకారిగా ఉపయోగిస్తారు. దీన్ని ఏమని పిలుస్తారు?

ఎ) బేకింగ్ సోడా

బి) వాషింగ్ సోడా

సి) ఎప్సమ్ లవణం డి) జిప్సమ్

39. వెండి నగలు నల్లగా మారడానికి కారణం?

ఎ) శరీర నలుపు అంటడంతో

బి) గాలిలోని హైడ్రోజన్ సల్ఫైడ్‌తో చర్యపొంది సిల్వర్ సల్ఫైడ్ అనే నల్లని పూత ఏర్పడటంతో

సి) సిల్వర్ క్లోరైడ్ పూత ఏర్పడటంతో

డి) మురికితో

40. అద్దం వెనక పూతలో ఉండే లోహం?

ఎ) అల్యూమినియం బి) క్రోమియం

సి) సిల్వర్ డి) పాదరసం

41. చేపల పులుసు ఏ పాత్రలో చేస్తే ఆరోగ్యానికి మంచిది?

ఎ) కాపర్బి) అల్యూమినియం

సి) వెండి డి) మట్టి

42. ఫొటోగ్రాఫిక్ ఫిల్మ్ తయారీలో ఉపయోగపడే లోహం?

ఎ) వెండి బి) బంగారం

సి) రాగి డి) అల్యూమినియం

43. పంటి రంధ్రాల ఫిల్లింగ్‌కు వాడే పదార్థంలో ఉండే లోహం?

ఎ) వెండి బి) అల్యూమినియం

సి) ఇనుము డి) కాపర్

44. క్షారలోహాలను సాధారణంగా కిరోసిన్‌లో నిల్వ చేస్తారు. ఐతే కిరోసిన్‌లో మునగకుండా తేలియాడే లోహం?

ఎ) లిథియం బి) పొటాషియం సి) సోడియండి) పైవన్నీ

45. సిల్వర్ పెయింట్ తయారీలో వాడే లోహం?

ఎ) అల్యూమినియం బి) సిల్వర్ సి) జింక్ డి) క్రోమియం

46. సోడియం లోహాన్ని నీటిలో వేస్తే ఏం జరుగుతుంది?

ఎ) మునుగుతుంది

బి) నీటిపై తేలియాడుతూ గిరగిరా తిరుగుతుంది. మంటలు లేస్తాయి

సి) చక్కెరవలె కరుగుతుంది

డి) వేడిపెనంపై వేసిన ఉప్పు మాదిరిగా చిటపట మంటూ ఎగిరిపడుతుంది

47. గోల్డ్ పెయింట్ తయారీలో ఉపయోగించే లోహం?

ఎ) బంగారం బి) రాగి సి) సోడియండి) పసుపు

48. తోలు పరిశ్రమలో అధికంగా ఉపయోగించే లోహం?

ఎ) వెండి బి) ఇనుము సి) బంగారండి) కాపర్

49. పంట కోతకు వచ్చాక నేలలో అధికంగా లోపించే లోహం?

ఎ) కాల్షియం బి) మాంగనీస్ సి) జింక్ డి) పొటాషియం

50. ఉప్పు నీరుగా వ్యవహరించే కఠినజలంలో ఏ లోహ లవణాలు కరిగి ఉండటంవల్ల కాఠిన్యత ఏర్పడుతుంది?

ఎ) సోడియం, పొటాషియం బి) కాల్షియం, మెగ్నీషియం

సి) సోడియం, కాల్షియం డి) పొటాషియం, క్రోమియం

SAKSHI

## సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1 సి | 2 బి | 3 ఎ | 4 సి | 5 బి |
| 6 బి | 7 డి | 8 డి | 9 డి | 10 ఎ |
| 11 సి | 12 ఎ | 13 సి | 14 సి | 15 డి |
| 16 సి | 17 ఎ | 18 ఎ | 19 సి | 20 బి |
| 21 డి | 22 ఎ | 23 ఎ | 24 సి | 25 సి |
| 26 బి | 27 సి | 28 బి | 29 ఎ | 30 బి |
| 31 ఎ | 32 ఎ | 33 ఎ | 34 సి | 35 బి |
| 36 బి | 37 సి | 38 సి | 39 బి | 40 సి |
| 41 డి | 42 ఎ | 43 ఎ | 44 ఎ | 45 ఎ |
| 46 బి | 47 బి | 48 బి | 49 డి | 50 బి |